# 'వాహిని'

అను

## భమిడిపాటి రామగోపాలం

మధ్యాహ్నం పన్నెండు గంటలు కా స్తోంది. రైలు మావూరి స్టేష ఆగేసరికి ఎండ పెళ్ళుమని కాస్తోంది. వ కాలపు ఎండేమో, ఉక్కపోసి కితకిత పెడుతోంది.

టెలిగ్రామిచ్చినా స్టేషనుకి రాలేదీయ ఆర్నెల్లయింది నేను పుట్టింటికి వె పాపాయి నెత్తుకుని ఇదే రావడం. అ లింకా రావాలని లేకపోయినా శ్రావ మాసం నోము మా యింట్లో నోచుకోవడ ఆనవాయితీ అవడాన్ని ఒచ్చేశాను.

ఎలా లేదనుకున్నా సామాన్లు ఎకు వయ్యాయి. వెళ్ళేటప్పుడు పెట్టే, హోల్డా పట్టుకెళ్ళేను. మా వాళ్ళిచ్చిన ఊరగా జాడీ ఒకటీ, పాపాయి సామానుతో ప్లాస్టి బుట్ట ఒకటీ, వేణ్ణీళ్ళతో ధర్మాస్ ఫ్లాస్కు ఇలా ఓ చిన్న ట్రాన్స్‌ఫర్‌కి అయినం సామానైంది. కూలివాళ్ళూ, రిక్షావాళ ఒంటరి ఆడదాన్ని చూసీ, సామాను చూ నాదగ్గిర, రావలిసిన దానికంటె ఎక్కు డబ్బులు గుంజుకుందికి ప్రయత్నిం న్నారు.

పావుగంటసేపు చూశాను.ఇంకా రాలేద ఈయన. రిక్షా మాట్లాడుకొని ఆయనమీద విసుక్కుంటూ అందులో కూచున్నాను.

పోనీ ఇంటిదగ్గిరైనా ఉంటారన్న ధైర్యంతో వస్తే, ఇల్లు తాళం పెట్టే వుంది. నాకు నిస్సహాయతవల్ల కోప పట్టలేనంతగా ఒచ్చేసింది. వీధి వసారాలో సామాను పెట్టించి ఏడుస్తున్న పాపాయి సముదాయిస్తూ దిక్కులు చూస్తున్నాను.

ఇంతలో ఎవరో వొకావిడ వచ్చి పొ గింటావెనని చెప్పింది. ఇంతకుముంద ఉండేవాళ్ళు మారిపోయినట్టున్నారు. ఆ డైనా పాపని ముద్దులాడుతూ కూచుం కాని తాళం తనదగ్గిరుందని బైటపెట్ట లేదు. నేను ఆయనమీద విసుక్కుంటు వుండే 'అయ్యో' ఈ యింటి తాళంచెవి వొకటి నాదగ్గర వుందమ్మా, పనిమనిషి వొస్తే యిమ్మన్నారు.' అంటూ కొంగుముడి విప్పి తాళంచెవి నా చేతికిచ్చి వెళ్ళింది.

పోనీ ఎలాగో తాళం వుంచేరని సంతో షిస్తూ. తలుపు తీసి లోపలికి వెళ్ళేను. పాపని మంచంమీద పడుకోబెట్టాను. బార సాలకి వొచ్చిననాడు "నువ్వు మళ్ళీ ఇంటి కొచ్చే నాటికి చూస్కో, వస్తు క్లానయిన ఉయ్యాలా మంచం కొని యింట్లో వేలగడుతున్నామ్" అని డాబులు కొట్టిన పెద్దమనిషి- ఉయ్యాలా లేదు మంచమూ లేదు:


అయితే, ఆయన ధర్మమా అని యిల్లు మాత్రం అరణ్యంలా చెయ్యలేదు. సామా నంతా వొక్క చేతిమీద యింట్లో పెట్టు కున్నాను.... వీధి తలుపు గడియవేసి అలా బాత్రూమ్ కేసి వెడదామని అను కుంటున్నాను.

"సార్!" అని వొక ఆడ గొంతుక.

తలుపు తీశాను.

చేతిలో కేరియర్ లేకపోతే ఎవరో పొరుగమ్మ కాబోలనుకునేదాన్ని.

హవాయి చెప్పులు, పద్దెనిమిది రూపా యల వెరైటీ కాశ్మీరు సిల్కు చీరా, కుడి చేతికి రెండు బంగారపు గాజులూ, ఎడమ చేతికి దాదాపు డజను ఎర్రటి మట్టి గాజులూ, నడుంమీదికి వాయిల్ జాకెట్టూ ధరించిందా మనిషి. తల నున్నగా దువ్వు కుంది. తల్లో పెట్టుకున్న చేమంతులు నేను పక్కకి వొంగి చూడకపోయినా, అవే తొంగిచూస్తున్నాయి. కొత్తగా, ఒత్తుగా,



నల్లగా వున్నా మంచి నిగనిగా, అందం వున్నా యా మనిషికి.

'ఎవరు నువ్వు?' అన్నాను.

'పనిమనిషినండి.' చిరునవ్వుతో 'నువ్వెవరు?' అన్న ధీమాతో అంది.

'ఊఁహూఁ!- ఈ వేళప్పుడొచ్చావేం?'

'మరి- అన్నం తేవద్దండీ?'

'అయితే ఆ పిలుపేమిటి, సార్ అంటూను!- అయ్యగారూ అని పిలవలేవూ?-'

'మా కట్టాగే అలవాటండి! మళ్ళీ నవ్వింది.

ఎంత నిర్లక్ష్యం!- పైగా ఆ నవ్వు నా ప్రాణాలు తోడేస్తోంది. 'మాకు'ట, అలవాటు'-ట!

'నీ పేరు?'

'రంగమ్మండీ, "రంగూ" అని పిలుస్తారండి.'

రంగులాగే వుంది! దాని దర్జా చురుకూ చూచి దాని తప్పుకోవడం మరచిపోయి, బాత్రూమ్ కేసి వెడదామనుకున్నదీ మరచిపోయి అలాగే నిలబడిపోయాను.

'ఆరు లేరాండీ?' అంది మళ్ళీ ఆ పనిమనిషి- 'నీతో నాకేం పని!' అన్నట్టు; నేను 'అమ్మగా'ర్నని గ్రహించడానికి ఇష్టం లేనట్టు.

నా ఆలోచనలు విపరీతంగా పరుగులెడుతున్నాయి. దానికి జవాబు చెప్పకుండా లోనికి వెళ్ళాను.... .... ...

దీంతో పేచీ లేకుండా అంట్లు తోమించుకొని యిల్లు తుడిపించుకోగలిస్తే నేను భారత ప్రభుత్వంలో ఏదేనా ఉన్నతోద్యోగం సంపాదించగలనని అనిపిస్తోంది. ఏది ఎలా వున్నా ఇప్పుడు ఆ కేరియర్లో అన్నం తినాలి కాబోలు.... ముళ్ళమీద నుంచున్నట్టుంది.... ఆ మనిషి శుభ్రంగా లేదని కాదు.... ఎందుకో- నా కది నచ్చలేదు!

కాళ్ళు కడుక్కొని యింట్లో కొచ్చాను. 'పనిమనిషి' అప్పటి కప్పుడే కేరియర్ టేబిల్‌మీద పెట్టింది. చీపురు పుచ్చుకు గది వూడ్చింది.

చూడ్డం మరచిపోలేదు నేను- దాని పసుప్పచ్చని హవాయ్ చెప్పులు- అదుగో- ఆ మూల పెట్టింది; మా జోళ్ళు పెట్టుకునే చోట!

చిన్న మంచం వాల్చి, దానిమీద పక్క వేసి పాపని జాగ్రత్తగా పడుకోబెడుతోంది నేను వెళ్ళేసరికి. 'అరెరె!' అన్నాను కంగారుగా. నా పాపని ఈ మనిషి ముట్టుకోడం యిదే మొదటిమాటు. కేరియర్ తెచ్చిన చేతులు కడుక్కోకుండా పాపని తీసిందని చిరాకు వేసింది నాకు.

గోల చెయ్యొద్దన్నట్టుగా సంజ్ఞ చేసింది నాకు పనిమనిషి, పాపను జోకొడ్తూ. నేను మాట్లాడలేకపోయాను.

నా దృష్టి కేరియర్‌మీద పడింది. మళ్ళీ 'ఇక్కడ పెట్టావేమే? వంటింట్లో పెట్టకపోయినావా?' అన్నాను.

'ఇయ్యాల కిక్కడ టేబిలిమీద భోంచెయ్యండమ్మగోరూ. సాయంకాలం కొత్త పెందలకాడే వొచ్చి ఒంటిల్లు కడిగి ముగ్గెడతాను, ఒంటసేద్దురుగాని.'

'సరే ఇహ అదొక్కటే తరవాయి. వొంటిల్లు కూడా కడగాలీ.... అన్నం తింటున్నది చాలక!' అన్నాను.

'కడుక్కోకుండానే ఒంట సేస్తారెట్టా!'

నాకు నసాళం అంటుతోంది కోపం.... నాకు శుభ్రాలు మప్పుతోంది. ఇదెక్కడి పనిమనిషి!

ఇటు తిరిగి, పెద్ద మంచం దగ్గిర కొచ్చింది. దుప్పటి దులుపుదామని కాబోలు నడుం బిగించింది.

"సరేలే, అదలా వుంచు?" అన్నాను.

వీధిలో అడుగుల చప్పుడైంది.

ఆయనొచ్చేరు.

"హల్లో లక్ష్మీ. ఒచ్చేశావా!- వెరీ సారీ- టెలిగ్రాం యింతకుముందే అందింది. రైలు అమాత్రం లేటవకపోతుందా అని స్టేషను కెళ్ళాను.... పాపాయి నిద్రపోతోందా?" ఇదీ పలకరింపు.... క్షేమంగా ఒచ్చేవా అనిలేదు! అవస్థపడ్డావా అనిలేదు!.... కోపం వొస్తోంది.

అటువేపు తిరిగారాయన. పనిమనిషి చిరునవ్వు అటువేపు ప్రసరించింది. ఆయన దాన్నేమేనా అనడంపోయింది; తనూ చిరునవ్వు వెలిగిస్తూ, "నువ్వు ఉన్నావా అమ్మగారొచ్చేసరికి ఇంట్లోనూ?"



# గుండెల మీద కుంపటి

• గర్భిణీగావున్న తల్లి నాలుగేళ్ళ కొడుకుని అడిగింది :
"నీకు తమ్ముడు కావాలా, చెల్లాయి కావాలా?"
"నాకు మంచి కుక్కపిల్ల కావాలే అమ్మా" అన్నాడు కొడుకు.

"లేదండి. ఆరే ముందొచ్చినారండి. ... ఎల్తానండి." అనడమేమిటి, చెప్పు తొడిగేసుకుని చకచకా నడిచెయ్యడమేమిటి క్షణంలో అవతలి కెళ్ళింది.

"అరె! వెడుతున్నావా? రంగూ!—" అంటూ ఈయన వీధి గుమ్మందాకా వెళ్లేరు. "నీళ్ళు ఆపీ పెట్టేవా అమ్మగారికి! అమ్మగారు స్నానం చేసిందా?- కాసేపుండి వెడుదువు గాని, - రా!"

నా ఒళ్ళంతా చెమట్లు పోస్తున్నాయి.

మర్నాడు:—

సాయంకాలం అయిదు దాటేసరికి ఆయన ఆఫీసునించి వచ్చేశారు. పనిమనిషి పెరట్లో పని పూర్తిచేసేసి గదులు రెండూ వూడ్చింది. పడక గదిలో కొచ్చి పెద్ద మంచంమీద పడక సరిచెయ్యబోతోంది.

"అదలా వుంచు" అన్నాను.

"ఏత్తా లెండమ్మా తవరికెందుకు శ్రవ!!" అంటూ దుప్పటి తీసింది.

నా కిష్టంలేదు.

పనిమనిషి చేత గిన్నెలు తోమించడం, యిల్లు వూడ్పించడం, పోతే దుకాణానికి పంపి ఏవేనా వెచ్చాలు తెప్పించుకోవడం- యిలాటి పన్లే తప్ప పక్కలు నేనెప్పుడూ వేయించలేదు.

నెలకి నాలుగైదు రూపాయ లిచ్చి పనిమనిషిని పెట్టుకుంటాం. పెట్టుకునేటప్పుడే వాళ్ల చెయ్యవలిసిన పన్లు నిర్ణయించుకుంటాం. అందులో పక్కలు వెయ్యడం, కట్టువిడుపు గుడ్డలు తడపడం, తాగేనీళ్ళు తేవడం, యిలాటివి కొన్ని వెళ్ళవు మా యింట్లో. దానికి ప్రత్యేకమైన కారణం లేకపోయినా- పనిమనుషులు శుభ్రంగా వుండరనీ, వాళ్లచేసే ప్రతిపనీ మళ్ళీ మనం ఫినిష్ చేసుకుంటేగాని పనికిరాదనీ-అమల్లో వుండే సామాన్యమైన కారణం. మాట వరసకి, పనిమనిషి తోమి ఇచ్చిన గిన్నెలు మళ్ళీ కడిగితే కాని వంటింట్లో పెట్టుకోను నేను.

అదీగాక మా పక్కలు నేను వేసుకోగలను. "శయ్య సవరించడం" ప్రత్యేకం నావల్ల జరగవలిసినపని అని నా నమ్మకం. "పడక" మీద నాకొక ప్రత్యేక గౌరవం వుంది.

"ఏ శ్రమా లేదు. అల్లా వుంచు. వేరే పనేదైనా చూసుకో,"

"పన్లన్నీ అయిపోనాయి గదండీ." అని నవ్వింది పనిమనిషి.

అది నవ్వితే నా కెలాగో వుంటోంది....

"నువ్వెళ్లావేం!- పిచ్చెక్కిందా" అన్నాను.

మొత్తంమీద అలా పదిలి ఇవతల కడింది.

ఆయన ఇదంతా గ్రహించాను సుమా అన్నట్టు- "రంగమ్మ శుభ్రంగానే చేస్తుందే! పక్కలూ వేయించేస్తూ వుండు. ఇన్నాళ్ళు అదే వేస్తోందిగా!- దాని పని నీకు నచ్చలేదా!" అన్నారు.

"మునపటి పనిమనిషేమైంది!" అన్నాను నేను జవాబు చెప్పక.

"నువ్వెళ్ళిన తరవాత మానేసిందది. మధ్యాహ్నం పన్నెండు దాటేక కేరియర్ తెమ్మంటే నా కా హోటల్లు తెలియవంది. ఓ రోజు దాన్ని రిక్షాలో కూర్చోబెట్టి, కూడా సైకిలేసుకెళ్ళి చూపించేను- ఆ రాత్రి దారి మరచిపోయానయ్యగారూ అంటూ తొమ్మిదిన్నర చేసింది- అప్పుడు దీన్ని పెట్టానన్నమాట- కొంచెం ఎక్కువే అడుగుతూంది గాని శుభ్రంగా చేస్తుందిలే- మంచి చురుకైన మనిషి కూడానూ."

'ఎంతిస్తున్నారేమిటి!'

'ఎనిమిదీ.'

'అ....వ్వా!- ఎనిమిదే!- ఆ సిల్కుచీర వాడేనా?- మీరే యిచ్చారా!'

'అఁ- చేరి ఆర్నెల్లయింది గదూ- మొన్న నొచ్చి అడిగితే, సరే పాత చీరే గదాని యిచ్చాను!'


'ఎంత బావుందండీ!- ఇంతోటి పనికి నెల కెనిమిది రూపాయలు గాక సిల్కు చీరలు గూడానా!- ఇంతకీ ఏమిటి, పని- మహా!'

'పొద్దున్నే వొస్తుంది- స్నానానికి నీళ్ళు కాచడం, తోడడం, మంచినీళ్లు తేవడం, రాత్రి తిన్న కేరియర్ కడగడం, ఇల్లు వూడ్చడం! మధ్యాన్నం నే నొచ్చేసరికి కేరియర్ తెచ్చిపెట్టడం-'

'మరి తోమడానికి వంటగిన్నెలైనా లేకుండా ఎనిమిది రూపాయ లేమిటండీ!- ఇదివరకు పనిమనిషికి అయిదేగా ఇచ్చాం!'

'ఆ కండిషన్‌మీదే ఎపాయింట్ చేసేను. నువ్వొస్తే వంటగిన్నెలూ తోముతానంది-'

'ఎంత పనైనా పొద్దుటే కదండీ- ఒక్క



**● తల్లిపులి ఆహారంకోసం అడవిలో తిరిగితిరిగి ఉస్సురంటూ గుహకు చేరుకుంది. ఆవిడ పిల్లలిద్దరూ ఒక బాటసారిని పొదలచుట్టూ తిరుగుతూ పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అదిచూసి ఆవిడ "తినే అన్నంతో ఆడుకోడం తప్పని ఎన్నిసార్లు చెప్పాను మీకు?" అని కోప్పడింది.**

పూట పనికి ఎనిమిదా?'

"పొద్దుటేమీ- సాయంకాలం మాత్రం- అయిదుదాటేక వచ్చి, మధ్యాన్నం తిన్న కేరియర్ కడగడం, హోటలుకెళ్ళి భోజనం తేవడం-" అంటూ చదువుతున్నారాయన.

"-పక్క వెయ్యడం-!" అన్నాను నేను, ఒళ్ళుమండి.

"మరి పక్క వెయ్యద్దుటే?- నేను వేసుకుంటానా యేవిటి, లేకపోతేను!"

"చాల్చాల్లెండి. పక్కలు అదేవీ వెయ్యక్కర్లేదు. నేనే వేసుకుంటాను.— ఇంకానయం!...." ఆ తరవాత మాట అన్లేదు నేను.

'సరే నీ యిష్టం. నాకేం పోయింది-? ఇంతా పన్లేదని నన్ను దెప్పి పొడిచి దాన్ని ఊరికే కూచోబెట్టి ఎనిమిది రూపాయలూ ఇచ్చేటట్టున్నావు!' అని అవతలికెళ్ళారాయన.

పక్క తీసి దులిపాను. దిండు గలీబు మాసినట్టుంటేను మార్చి ఇంకోటి తొడుగుదామని వొంగాను. మంచానికి గోడకీ మధ్యన దుమ్ము పేరుకొని వుంది.... ఏమిటి దీని శుభ్రం! అని వెటకారంగా అనుకుంటూ చీపురు తెచ్చి, మంచాన్ని కొద్దిగా ఇవతలికి లాగి, మూలనుంచి మొదలుపెట్టి తుడవసాగాడు.... అక్కడేవో గాజు పెంకులు.... కాదు, చేతిగాజుల ముక్కలు....ఆర్నెల్లనాడెప్పుడో నా చేతివి పగిలిపడ్డాయి కాబోలు, ఇంకా అలాగే వున్నాయి.... శుభ్రం శుభ్రం అనుకోడమేగాని పనిమనిషి శుభ్రమేవిటి. నా మొహం!- అంతా రంగు!- పైపూత!- తుడుస్తున్నాను.... వెలుగులో పడ్డాయి గాజుముక్కలు....

ఏమని చెప్పను!.... అవి నా చేతిగాజుల ముక్కలు కావు!.... అయ్యో, అవి ఆ పని మనిషి చేతిని నేను చూస్తున్న ఎర్రటి గాజులముక్కలు!

ఛీ-!

నా మనస్సులో తుపాకులు పేల్తున్నాయి. పడక గదిలో, మా ఆయన పడుకొనే మంచం సందున. అలాటి గాజు ముక్కలు. ఆ మనిషివి- ఆ రంగువి- ఉండడమా?- దీనర్థం ఏమిటి?

చేతిలో చీపురుకట్ట జారిపోయింది. ద్వారంవరకూ చీపురుతో తరుముకొచ్చిన దుమ్మూ, అందులోంచి ఎర్రగా మెరుస్తూన్న ఆ గాజుముక్కలూ నన్ను వెక్కిరిస్తున్నాయి. అవి ఎత్తి అవతల పారబొయ్యడానికి చేతులు రావడం లేదు. ఏవో చెప్పరాని ఆలోచనల్తో మనస్సంతా మలినమైపోతోంది, కోపంతో ఒళ్ళంతా చెమటలు పోస్తున్నాయి.

అయిదు నిమిషాలైంది. చేసుకోవల్సిన పని చూసుకొని పొంగుతున్న ఉద్వేగాన్ని అణుచుకున్నాను. కొంచెం తేరుకున్నాను. బట్టలపెట్టె తెరిచి దిండు గలీబు ఒకటితీసి, మళ్ళీ మంచం దగ్గరికొచ్చాను. మాసిన గలీబు విప్పుతున్నాను.... ఏమిటోగాని ముడి ఊడొచ్చినా తాళ్ల వేరవక అలా పట్టుకున్నాయి.

ఏమిటా అని గట్టిగా లాగాను. ఒక వెంట్రుక- తెగి రెండు ముక్కలూ రెండు చేతుల్లోకి వచ్చాయి.... అప్రయత్నంగా ఆ వెంట్రుక పొడుగుని పరిశీలించుకొన్నాను. అది పొడుగాటిది.... నాది అంత పొడుగైన జడ కాదు.

అది ఎవరి తల్లోది అయిందీ ఊహించడానికి నా కాట్టేసేపు పట్టలేదు.

నాకు నిస్సత్తువ వచ్చింది. అలాగే చతికిలబడిపోయాను. ఏడుపు వచ్చేస్తోంది.

నాలుగు రోజులైంది.

మర్నాటికి పేరంటానికి నలుగుర్నీ పిలవడానికి వెళ్ళి అరుగంటలు దాటాక ఇంటికొచ్చాను. తలుపుకొట్టాను. ఎంతసేపటికీ తియ్యలేదు, మా ఆయన....... దబదబా కొట్టడం, కాసేపు నుంచోడం- ఇలా పదినిమిషాలకి పైగా అయ్యాక అప్పుడు తలుపు తెరిచారు.

"ఎంతసేపయింది వొచ్చి-?- పెరట్లో వున్నాను" అన్నారాయన.

"ఎంతసేపేమిటి?- అరగంటైనట్టుంది! ఇంతసేపుటండి, ఎంత పెరట్లోకి వెళ్ళినా!- బ్రహ్మదేముడి పెద్దన్నయ్యలాగ!" అన్నాను విసుక్కుంటూ.

కుంకం భరిణా, పట్టు రుమాలూ పెట్లో పెడదామని పడక గదిలోకి వెళ్ళాను. ఈవేళప్పుడు అగరొత్తుల వాసన. వేస్తోందేమా అని ఆశ్చర్యపడ్డాను.


ఆయన "పిలవటాలన్నీ అయినట్టేనా?" అని ఏదో పరామర్శిస్తూ లోపలికి రాబోయారు. "అవతలుండండి." అని తలుపు గడియవేశాను. సాదా చీర వొకటి తీసి కట్టుకున్నాను. కిందపడ్డ పట్టుచీర తీసి మడత పెట్టుకుంటూ వుండగా మంచం కింద తలవేపున పడివున్న రెండు చేమంతి పువ్వులు నా దృష్టి నాకర్షించాయి.... అప్రయత్నంగా నా మనస్సు ఆలోచనలో తేలిపోసాగింది.... చేమంతులు నేనూ పెట్టుకున్నానుగాని- నా తల్లోవి రాలడానికి వీల్లేదే!.... దండ గుచ్చుకునే లోగా పడ్డాయా?.... ఏమో? అవి ఎవరి తల్లోవి?-

నా కాలోచించడానికి భయం వేసింది.... ఈయన తలుపు తియ్యడానికి అంత ఆలస్యమెందుకైంది? ఈ చేమంతులకీ, ఈ అగరొత్తులకీ, ఆ ఆలస్యానికి కారణం ఒకటేనా?.... గబగబా తలుపుతీసి అవతలకి వెళ్ళి ఇటూ అటూ చూశాను. రోడ్డు మీద అనుమానించతగ్గ వ్యక్తి కనిపించలేదు.... భ్రమా?.... అర్థంలేని అనుమానమా?.... సందు తిరిగి వెళ్ళిపోయిందేమో!?

దడదడా కొట్టుకుంటోంది గుండె. కోపం, అసహ్యం, అసూయ, నన్ను వెర్రెత్తించేస్తున్నాయి. ఆయన్ని.... అడగడానికి అనేక ప్రశ్నలు మస్తిష్కంలో తయారై నాట్యమాడుతున్నాయి. ఆయన నాకేసి వెర్రిగా చూస్తున్నారప్పుడే.

"ఏమిటి లక్ష్మి-?"

"టయిమ్ ఎంతయిందండి?" అన్నాను గబుక్కున.




"ఆరు!"

"ఈ మనిషి ఇంకా వొచ్చినట్టు లేదు!- షోకులు యిదీనూ" అన్నాను, దొంగ చాటుగా ఆయనవేపు చూస్తూ.

ఆయన నిర్లక్ష్యంగా "పనిమనిషా?- రానూ వచ్చింది, వెళ్ళనూ వెళ్ళింది!" అన్నారు.

"ఎంత సేపైంది?"

"అబ్బో. చాలసేపైందే!" అని క్షణం ఆలోచించి "నువ్వు వెళ్ళిన పది నిమిషాలకి ఒచ్చింది. ఒచ్చిన పదినిమిషాలకి వెళ్ళింది" అన్నారాయన.

అబద్ధాలాడుతున్నారు. రంకు నేర్చింది బొంక నేరుస్తుందట- సామ్యం నిజం చేస్తున్నారు.... తెలుస్తూనే వుంది....

కాళ్ళూ చేతులూ కడుక్కొని వంటింట్లోకి వెళ్ళాను. అగ్గిపెట్టె కోసం చూశాను. లేదు. అగరొత్తులు వెలిగించారుగా! గదిలో



చిన్ని పాదము లరుగు
చివరి ప్రాసల చిందు
వేయు వీనుల విందు
ఓ కూనలమ్మ

దేమో చూదామని వెళ్ళేను.

నా వెనకాలే పెరట్లోకి వచ్చారాయన. నా వెనకాలే గదిలోకి వచ్చారు. నా ...్యలూ భావాలూ గమనించి నేనాయన్ని ...మానిస్తున్నానో లేదో తెలుసుకోవాలని ...లు!

డ్రసింగ్ టేబిల్ మీద వుంది అగ్గిపెట్టె. ...ుక మరకలు సరిదిద్దుకునే నెపంతో ...్కడే కాసేపు కూచున్నాను. ఆయన ...ద్వారం దగ్గిర నుంచున్నారు.... ఏదో ...గుతుందనీ, జరగాలనీ ఉంది నాకు. ...రు ప్రారంభిస్తారో! నేను సిగ్గు విడిచి ...గా ప్రారంభించేది?

అద్దంలో చూసుకున్నాను,

పురుడు పోసుకుని రావడం, ఎండలూ ...న్న పాడుచేశాయి.... బుగ్గలు తీసేశాయి. పెదవి పైకి లేచిపోయినట్టై, వళ్లు కని ...ముని బెదిరిస్తున్నాయి.... జ్యోతుల్లా ...గే కళ్లు తెలుపుపడి తాటికన్నుల్లా ...న్నాయి.

మరీ యివాళ- రెండుగంటలసేపు తిరిగి ...రిగి రావడమూ, రాగానే ఆ పనిమనిషితో ...యన జరిపిన ఆ అమానుష అన్యాయ ...ర్య తెలియడమూ, ఈ నాలుగు రోజు ...ంచీ నేను పడుతున్న బాధని బైటికి ...చ్చి బల్లేలతో పొడుస్తున్నట్టుంది.

ఆరునెలలు నేను లేకపోయేసరికి ఎంత ...నిచేశారీయన!... ఎంత సిగ్గుమాలిన ...ని!.... ఎవరితో చెప్పుకోను?.... ఏమని ...ప్పను!

ఆ పనిమనిషి! "రంగు"ట దాని పేరు ...ంగు.... మెరిసేదంతా మేలిమిగాదని, ...ంగొచ్చిందంతా బంగారంకాదని- ...ప్పటికి తెలుస్తుందో ఈ మొగాళ్ళకి!


ఆ మనిషి నా కంటే బాగుందా?.... ...మో? బాగుండడమంటే ఏమిటి?.... ...గుండడం అనే మాటకి ఎవరర్థం వారిది! ...ావలచింది రంభ-అన్నారు అందుకే ...బోలు!.... నా సంసారంలో చిచ్చు పెట్ట ...ానికి ఆ రంగులేని రంభ ఎక్కడ దాప ...ించిందో!.... ఈయన బుద్ధేమైంది!.... ...నంటే ప్రాణాలు వదిలేస్తానన్నట్టుగా ...ుండే ఈయన-దానివల్లో ఎలా వడ్డారో! ... ...ళ్ళి నన్ను మునవట్లా చూసుకుంటారా, ...ఈయన?.... నే నాయన్ని ఆకర్షించగలనా? ...కేమిటి దారి?

పనిమనిషిని మార్చేస్తే?.... ఎవరైనా ...ుసలిదాన్ని వెతికి తెచ్చి పెట్టుకుంటే ...ాగుణ్ణు.... ఈ పనిమనిషి గుండెలమీద ...ంపటిలా నా సంసారంలో ప్రవేశించింది. ...ుగుడూ, మొద్దులూ లేనట్టుంది దీనికి! ...చెవ్వులూ, సిల్కు చీర్లూ, బంగారపు ...ాజులూ, దాని షోకులూనూ! పనిమనిషి ...క్షణాలు వెతకినా లేవు దానికి, జమీందారు ...క్షణాలు తప్ప. డబ్బెలా వస్తోందో దానికి ...టన్నిటికీను?

డబ్బు కూడా యిస్తున్నారేమో ఈయన దానికి!.... సేవింగ్సు బ్యాంకి ఎకౌంట్ చూడాలి.... ఎంత సిగ్గులేని పని! పరువుగా పెద్ద ఉద్యోగం చేసుకుంటూ కూడా ఇలాంటి నీచమైన పని చెయ్యడానికి ఈయనేకి మన ...సెలా ఒప్పిందో!

నేను వచ్చి నాలుగైదు రోజులైంది కద!.... పోనీ నేను లేనప్పుడేదో మనస్సు సరిలేక ఏదో పొరపాటు చేసేరేమో అనుకుంటే- నేనుండగానే!... నే నలా పేరంటానికి వెళ్ళి వెళ్ళగానే- ఇక్కడ ఈ బాగోతం-! ఎంత అసహ్యకరమైన పని- ఎంతకైనా తెగించారన్నమాట!.... ఛీ! ఈయన మొహం ఎలా చూడను!

మొహం తువ్వాలుతో తుడుచుకొని అద్దంలోకి చూస్తే అందులో నావేపు చూసి నవ్వుతున్నారాయన. అది తప్పించుకుందామని దృష్టి ఇటు మళ్ళించేను. ఇక్కడా ఆయనే; ఆ నవ్వే.... చూసుకున్నావా, నీ




అందం? చూశావా, నీకన్నా అది ఎంత అందమైందోను!- ఇప్పుడేమంటావు? అణి గిందా నీపొగరు?- అన్నట్టుంది. ఆ నవ్వు ... సిగ్గులేని మొహానికి నవ్వే శృంగారమట!- ఆ నవ్వుకి బదులు నేను నవ్వుతానా?- చురుగ్గా మొహం యింకో వేపుకి తిప్పేసు కున్నాను- నా మొహంలో అసహ్యం ఆయనకి కనబడే వుండాలి.

"చాలా బావున్నావు లక్ష్మీ, నువ్వివాళ!" అన్నారాయన.

నేను మాట్లాడలేదు. నన్ను పొంగ వెయ్యడానికే అలా అన్నారు. అంత మాత్రంలో జరుగుతున్నదంతా మరిచి పోతానని గాబోలు, ఆయన ఉద్దేశం!

"ఎలాగో అయిపోతావని భయపడి పోయాను సుమా!" అంటూ దగ్గరి కొచ్చేరు.

"నేనెలా అయిపోతే మీకేం?" అని విసిరికొట్టాను మాట.

మళ్ళీ నవ్వారాయన. "కోపం వాస్తే యింకా బావుంటావు సుమీ!"

ఎంతమంది పురుషులు ఎంతమంది స్త్రీలతో అన్నారో, ఈ మాట! ఈ అర్థం లేని మాట- కోపం వాస్తే ఇంకా బావుం డడం!- అసలీయనే ఎంతమందితో అన్నారో!-

"నిజం,. వొట్టు! శ్రావణ లక్ష్మిలా ఉన్నా వివాళ!" అంటూ నా నడుంచుట్టూ చేతులు వేశారు.... నిండా అరగంట కాలేదు; ఆ చేతుల్తోటే ఆ పనిమనిషిని. ..రామరామ!.... నాకు ముళ్ళకంచె గుచ్చుతున్నట్టుంది గాని ప్రియపురుష స్పర్శలా లేదు.... ఆ మనిషి మా యిద్దరిమధ్యా ఎంతదూరం సృష్టించక పోతే ఆయన చేతుల్ని అంత వెంటనే తొలగించగలిగాను!....ఆ చేతుల్లో పరవశం పొందే నాహక్కు పోగొట్టేస్తున్న పాపాత్మురాలు, దుర్మార్గురాలు. రంగమ్మ!- నవ్వుతుంది. మళ్ళీనూ, ఏమీ ఎరగనట్టు....! .. ఎరగనట్టేం? దాని నవ్వు నన్ను సవాల్ చేస్తున్నట్టే వుంటుంది!- చూశావా, నా తమాషా!- అని.

ఆయన చిరునవ్వుతో మళ్ళీ నన్ను పొదివి పట్టుకున్నారు. ఎడంచెయ్యి నా వీపు మీంచి కుడిచేత్తో గడ్డం ఎత్తుతున్నారు.... బలీయమైన కోర్కె, విపరీతమైన అసహ్యం "నా" నంటే "నే"నని నాలో విజృంభించి యుద్ధం చేసుకుంటున్నాయి. నేను నీరస పడిపోతున్నాను.... నా తల వాలిపోయింది.

'లేవండి, నేను వొంట చేసుకోవాలి!" అంటూ విడిపించుకున్నాను.

'ఇంకా ఒంట్లో సరీగా ఉండడంలేదా?" అని లాలిస్తూ అడిగి విడిచి పెట్టారాయన.... అంతా నటన! నిర్లక్ష్యం!

'భగవంతుడా! నాకీ కాన్పొకటి సృష్టించి పుట్టింటికి పంపించే ఏర్పాటుచేసి ఎంత అన్యాయం చేశావా?- ఈ వూళ్ళో ఆసుపత్రుల్లేనట్టు అక్కడికెందుకు వెళ్లాను. తెలివితక్కువ పెద్దమ్మనై! ఆసుపత్రుల్లేక పోతే ఆరడుగుల తాడు లేకపోయిందా?" అని నాలో నేనే బొగ్గుల కుంపటి దగ్గిర కూచుని కుమిలిపోయాను.

రోజులు గడుస్తున్నకొద్దీ ఆయనకీ నాకూ మధ్య పెరుగుతున్న దూరం భయం కరమై పోతోంది... నా వంట్లో ఇంకా సరిగాలేదని తేల్చేశారుగా, ఆయన! ఇదంతా ఎందుకో తెలుస్తూనే ఉంది!

రాత్రి భోజనం కాగానే "కళ్ళి వేసు కొస్తానే" అంటూ ఆ వంచెతోటే ఎటో వెళ్తారు ఆయన తొందరగానే వస్తారుగాని... ఏమో! దానిల్లు దగ్గిరేనేమో!.... ఎంత సేపు కావాలి!.... ఆపైన వూహించడానికే భయమూ, సిగ్గూ, అసహ్యమూ వేస్తాయి.

రాత్రిళ్లు చాలా సేపటివరకూ నిద్ర రావడం లేదు. పాపాయి పక్కన పడు కోడం కొత్త అలవాటు.. పాపాయిమీద నిద్రలో చెయ్యో వేసేస్తానేమో.... అదెక్కడ నలిగిపోతుందో అని దిగులూ; పైగా మంచం మరీ చిన్నదిగా వుండడం.... పెద్ద మంచంమీద చాలా ఖాళీ వుంటుందిగాని- ఆ సమయానికి అభిజాత్యమో, అసహ్యమో ప్రాణాంతకంగా ఆవేశిస్తాయి.... యధా లాభంగా ఆయన స్పర్శ తగిల్తేనే ఉలిక్కి పడుతున్నాను- పవిత్రమైన ఆ స్పర్శ ఇప్పుడేదీ?

ఎలాగో కళ్లు మూసుకుంటే ఏ కల్లోనో కనిపిస్తుంది, ఆ "రంగు!" దాని వికటాట్ట హాసంతో, హేళనాపూర్వక సంభాషణతో నా మనస్సు ప్రతిధ్వనించి బీభత్సమయి పోతుంది.

• • •

వారం రోజులైంది.

ఆయనెక్కడికో క్యాంపు వెళ్ళారు. అయిదు రోజులవరకూ రారు.

ఏమీ తోచక కొత్తపేట వెళ్ళొద్దామని బయల్దేరాను. ఎక్కడో ఊరికి అవతలవేపు చివర్న ఉంది ఈ కొత్తపేట; మామూలుగా వెళ్ళడమే పడదు. మా మేనమామకూతురు గారిల్లు వెతుక్కుంటూ రిక్షాలో వెళ్ళాను. నాలుగు నెల్లక్రితమే వాళ్ళవూరు ట్రాన్స్ఫరై

వొచ్చేరు. ఒక పెద్దయిల్లు చూపించి ఇదే వండీ వారిల్లు అని చెప్పి డొక అయిపోయి.

ఆ పెద్ద యింట్లో వాళ్ళొక్కరే వుంటు న్నారట ప్రస్తుతం. ఎవరో వొక ఆఫీసరు గారూ, వీళ్ళూ కలిసి మొత్తంగా ఎంతా డెబ్బై రూపాయలకి తీసుకునా రుట. అంతా మూడురోజులైె వాళ్ళు ట్రాన్స్ ఫరై వెళ్ళారట.... "ఈ నెలాఖరువరకు అద్దె యిచ్చే వెళ్ళారు వాళ్ళు. మేం ఈ లోగా ఇంకో ఇంటికి మారాలి. మీ వేపు ఏదైనా ఇళ్ల ఉంటే చూడు...." అంది మా ఒదిన.

"మీరెంత యిస్తున్నారు?"

"ముప్ఫయ్యయిదు."

నా సమస్య పరిష్కారమయ్యే మార్గం కనబడ్డట్టు ఆనందం కలిగింది....

ఒకటి రెండుసార్లు ఆయనతో అన్నాను ... "పనిమనిషిని మార్చేద్దా వండి" అని- ఆయన వొప్పుకోలేదు

"నిష్కారణంగా ఎందుకు మాన్పిం చాలి?.... పని శుభ్రంగానే చేస్తోందంటావు. ఆలస్యంగా రావడంలేదు. దొంగ తనం యెరగదంటావు. చురుకైందే అని చెప్పు కున్నావు. పోనీ నాగాలు పెట్టడంలేదు.... ఎందుకు మార్చాలి?.... ఇంతా చేస్తే పాపాయికూడా అలవాటైపోయి ంది రోస్తే ఊరుకోదం, అది తీసుకెళ్తే ఏడవకపోదం తెలిశాయి. ఉట్టి పుణ్యానికి దాని నోటి దగ్గిర అన్నం ఎందుకు పడగొట్టాలి?" అన్నా రాయన.

అన్నీ నిజమే.

పైకి చెప్పదగ్గ కారణం లేదు.

కాని నేను వాళ్ళిద్దరి మధ్యా వున్న కలుషిత బాంధవ్యాన్ని క్షమించలేను, మార్చలేను, రుజువు చెయ్యలేను.... వాళ్లు ఏమాత్రం అజాగ్రత్తగా ప్రవర్తించడం లేదు.... కాని నేను కలగజేసుకొని యేదో వొకటి చెయ్యకపోతే దీనికి అంతూ పొంతూ ఉండదు.

అయితే ఆయన సంగతి నాకు బాగా తెలుసును. చెయ్యదల్చుకున్నది ధైర్యంగా చెయ్యడమూ. చెప్పదల్చుకున్నది నిర్మొహ మాటంగా చెప్పడమూ ఆయనకి బాగా చేత వవును. "నా యిష్టమ్." అన్న సమాధానం ఆయన నాలుక చివర్ని రెడీగా వుంటుంది. అంతేగాదు, ఎవరైనా అలా నిర్మొహ




రాక్షసత్వముపోయి
రాచరికములు పోయి
ప్రజలదే పైచేయి
ఓ కూనలమ్మ

మాటంగా, నిర్భయంగా ప్రవర్తిస్తే చాలా మెచ్చుకుంటారు కూడానూ?

నేనాయనతో కజ్జా పెట్టుకొని ఎన్నడూ ఏదీ సాధించలేను.... దేనిమాట ఎలావున్నా ఈ విషయం అనలే వీల్లేదు; "నిజమే! నీకు గనక గ్రహించడానికైనా యిన్నాళ్ళు పట్టింది.... నా యిష్టం! ఏం చేస్తావు? నువ్వెక్కడ, అదెక్కడ? దాని అందంలో గాని, బలంలోగానీ పదోవంతయినా నీ కున్నాయా?" అని ఆయన అనేస్తే?

వెర్రెత్తిపోయీ, కోపంచేసుకునీ, అలిగీ, ముభావంగా వుండీ నేను చేయగలిగిందేమీ లేదు.... ఒక సీన్ క్రియేట్ అవుతుంది. అంతే.... ఎవరితో చెప్పినా మరింత ప్రచారం. దానిమూలంగా అవమానం తప్ప వేరే ప్రయోజనంలేదు-పనిమనిషి, నాకన్నా అందంగా వుందన్న కారణంచేత అల్లరి జరగడం- వూహించడానికే భయంగా



పెను సమాసము లున్న
పెద్ద వృత్తముకన్న
చిన్న పదమే మిన్న
ఓ కూనలమ్మ

వుంది. ఆలస్యం చెయ్యడానికి వీల్లేదు.... ఆలస్యం అవుతున్నకొద్దీ ఆయన నాకెంత దూరమయ్యేదీ, దానివలన నే నెంత నష్టం పొందేదీ కనిపిస్తూనే ఉంది.

"ముప్ఫయ్యయిదు మీరిస్తే మిగిలిన ముప్ఫయ్యయిదూ మేమిచ్చి యీ వాటాలో ఉంటామే. అంచక్కా ఇద్దరం కలిసుందాం .... మీరిల్లు మార్చకండే" అని చెప్పేను.

ఆ సాయంత్రం దగ్గిరుండి యిల్లు వాళ్ళ పనిమనిషిచేత కడిగించేసి, మర్నాడు ఆఫీసుకి కబురుచేసి జవాను సాయంతో యిల్లు మార్చేశాను.

మా ఒదిన ఆశ్చర్యపడింది!" అదేమిటే, మీ ఆయన్ని అడక్కుండానే?"

"మా ఆయన సంగతి నీకు తెలీదు." అన్నాను.

ఈ యింటికి రంగమ్మ యిల్లు చాలా దూరం. ఎనిమిది రూపాయలకోసం ఆశించి అదీ పనికి యింతదూరం రాదు. 'కళ్ళు చేసుకొస్తానే' అని ఆయన వెళ్ళిరాగల దూరం కాదిది.... పైగా, మా యిల్లూ దానిల్లూ ఒకే పేటలో వున్నట్టయితే ఆయన దానింటిదగ్గర తిరిగితే తప్పుపట్టరు కాని, యింతదూరంనుంచి కూడా ఆయన అక్క డికి వెళితే జనం మొహంమీదే అడుగు తారు.... మొహం తప్పిపోతే మోహం తప్పుకుంటుంది. వ్యామోహం తగ్గిపోతే తరవాత ఆయనకే తెలుస్తుంది_ నిజమైన విలువ ఏమిటో.

ఆయన్ని నేనేమీ అనకుండా, ఘర్షణ పడక్కర్లేకుండా నిశ్శబ్దంగా గడుసుగా సమస్య పరిష్కరించుకున్నందుకు నన్ను నేనెంతో మెచ్చుకున్నాను.

"ఏమిటి లక్ష్మి ఇలా చేశావు. సడెన్‌గా?" అన్నారాయన యింట్లోకి వస్తూనే. నేను నవ్వాను.

ఆయనా నవ్వారు. "నీకా యిల్లు నచ్చ లేదా?- నాతో మాటవరసకైనా చెప్పేవు కాదేం?"

"ఈ ఇల్లు చూసి చెప్పండి మీరు. బావుందా. లేదా?- మూడు గదులూ వంటిల్లూ, ఇంట్లోనే పంపూ. అద్దె అక్కడా యిక్కడా ఒకటే.... పైగా మీ ఆఫీసుకి దగ్గిర; వేసంకాలం ఒస్తే డాబా కూడా వుంది, బావులేదూ?"

"బాగానే ఉంది-" అని, మళ్ళీ నవ్వా రాయన. ఆ నవ్వులో ఆశ్చర్యమే వుంది. "నేను క్యాంప్ నుంచి వొచ్చేవరకైనా ఆగ లేకపోయావా?- పోనీ నీ మాట ఎప్పుడైనా కాదన్నాను గనకనా?"

"కాదంటారని కాదుగాని.... అసలు కాదనరనేగా! ఊరికే మా ఒదిన్ని చూద్దామనొస్తే పోర్షన్ ఖాళీగా వుంది.... పోనీ ఒకళ్ళకొకళ్ళు సాయంగా ఉంటాంకదా అని- ఇంతకీ మీకు నచ్చిందంటారా లేదా?"

"నచ్చిందిలే.... ఇక్కడ దోమలుకూడా అట్టే లేనట్టున్నాయ్" అంటూ దూలాల వేపూ, కిటికీలవేపూ పరీక్షగా చూస్తున్నారు ఆయన. ఆయనతో ఏదో చెప్పాలని మహా వుంది నాకు.... ఆయన మొహంలో మార్పేమీ లేకపోవడం నాకు ఆశ్చరంగా వుంది.... పనిమనిషిని పూర్వంలా కలుసుకునే అవకాశం లేకుండా చేసినందుకు అయన మొహంలో నేననుకున్న మార్పు రాదేం? స్వతంత్రించి యింత పని చేసినందుకు నన్నేమీ అడగరేం?.... ఏం అడుగుతారా, ఎంత గట్టిగా అడుగుతారా, దానికెలా సమాధానం చెప్పాలా, అని నాలుగు రోజుల్నించీ నా ఆలోచన.

ఆ సాయంత్రమంతా ఆయన నన్నేమీ అడక్కపోతే ఆశ్చర్యం వేసింది; రాత్రి జనాలుచేసి ప్రక్కదగ్గిర చేరాక నవ్వొచ్చేసింది నాకు.

మంచంమీద ఏటవాలుగా శేషతల్పయిలా పడుక్కొని, విలాసంగా తమలకు అందుకొంటున్నా రాయన. సున్నంసి ఈనెలు తీసి చిలకలు చుట్టి అందిస్తున్నాను. నేను ఆఖరాకు అందిస్తూ "అసలెందుకు మార్చానో చెప్పనాండీ?" న్నాను సన్నగా నవ్వుతూ.

ఆయన నవ్వారు. "ఎందు కేమిటి?'

"పార్శ్వపు నొప్పికి ఖాస్కరలవణం-" న్నాను, మంచంమీద చోటు చేసుకుచుని. పొడుపు కథ పొడిచిన చిలిపినంలో.

"అదేమిటది?" అన్నా రాయన; నాయ్యివట్టుకుని, గాజులు వెనక్కీ ముందుకిస్తుతూ.

"చెప్పుకోండి చూద్దాం!"

"....ఏమిటి చెప్పుకోవడం!- వెనప్పుడో నాకు పార్శ్వపు నొప్పి వొస్తే శీర్ణంమీద ఒచ్చిందని ఖాస్కర లవణం చ్చేరు.... దానిమాటేనా నువ్వు చెబున్నావ్?.... దానికి దీనికి సంబంధమిటి."

"అదే, చెప్పుకోవాలి మరి!"

"నువ్వే చెబుదూ నాకలా కలవడం చేతగాదు!"

"-చెప్పమంటారా?.... అక్కడ మీరు చిక్కపోయారండీ. హోటలు మెతుకులూ, పనిమనిషి చేతి నీళ్ళూ.... ఆర్నెల్లలో ఎంత మార్చేసిందండీ మిమ్మల్ని! ఛీ పాడు మనిషి!" అన్నాను. నవ్వుతూ, గోముగా ఆయన మీదికి వొంగుతూ.

మా ఆయన వొక్క నిమిషం మాట్లాడకుండా పూరుకున్నారు. నేనూ ఊరుకున్నాను.

ఆయన లేచారు. కిటికీ లోంచి తమలపాకుల పిప్పి వుమ్మేసి, లైట్ ఆఫ్ చేసి మంచంమీద కూచున్నారు....

"అర్థంలేని అనుమానం వేం వద్దావుగాని తెలివితేటలేమీ ఉపయోగించావు కాదు.... నే నెలాటివాణ్ణో తెలుసుకోలేక పోయావన్న మాట. అసలలాంటివి నేను ఆలోచించుకోవాలే గాని- ఏదేనా అయితే నన్ను నువ్వు ఆపగలననే అనుకున్నావా?"

అందులో నిజమెంతో, ఆయన మొహంలో భావం ఎలాంటి దుందో తెలుసుకోవాలని, చూడాలనీ ఉంది నాకు....

కాని నేను లేచి దీపం వెయ్యలేదు. కనుక్కోవాలని నాకేం పట్టుదలా ఏమిటి? నేను చీకట్లోనే నవ్వుకున్నాను. ●


With Best Compliments From:

**Shri Kamal Motor Co.**

**STATION ROAD,**

**AJMER - 305 001.**

**Authorised Dealer:**

**ALL KINDS OF TYRES & TUBES**

**Phone: Off: 21386**

**Res: 20268**